ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు



గజమాలతో ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న గ్రామస్తులు

కొమరోలు (గిద్దలూరు రూరల్): ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని దద్దవాడ, నారాయణపల్లె, గోవిందపల్లె, పొట్టిపల్లె గ్రామాల్లో 115వ రోజు శనివారం ఇంటింటా తిరిగారు. ఈ సందర్భంగా దద్దవాడలో ఎమ్మెల్యేకు భారీ గజమాలతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రైతులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఇంటి వద్దకే తీసుకొస్తున్నామన్నారు. ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నా పేర్కొన్నారు. జెడ్పీటీసీ వెంకటనాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం గోపాల్, బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, డాక్టర్ జీవీ నారాయణ, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు వస్తున్నాయని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. శనివారం రేగుమానిపల్లి, కృష్ణారెడ్డిపల్లి, గుర్రాలమడుగు బీసీ, ఎస్సీ కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సర్పంచ్ బోయిన వెంకటేశ్వర్లుయాదవ్, ఎంపీటీసీ యద్దనపూడి చిన్నమ్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు గాయం వెంకటేశ్వరరెడ్డితో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో మోరా శంకర్‌రెడ్డి, కామసాని వెంకటేశ్వరరెడ్డి, సూరవరపు పెదవెంకటరెడ్డి, సింగారెడ్డి సుబ్బారెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, బి.కొండారెడ్డి, బొరిగొర్ల చినబాలయ్య యాదవ్, చిరుగూరి కోటేశ్వరరావు, వి.విలియమ్, గురవయ్య, ఎంపీడీఓ జనార్దన్, ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, ఏఈ నారాయణస్వామి పాల్గొన్నారు.

భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు చేయండి

మార్కాపురం: పశ్చిమ ప్రకాశం ముఖద్వారమైన మార్కాపురంలో సగరుల (ఉప్పర) ఆరాధ్య దైవమైన భగీరథ మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించాలని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు గానుగ పెంట శీనయ్య, మార్కాపురం సంఘం అధ్యక్షుడు కొప్పుల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు సతికేల రామకృష్ణ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి శనివారం క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. సంఘ కార్యవర్గ సమావేశం పట్టణంలో రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ అధ్యక్షతన జరిగిందన్నారు. విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. బీమా సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలన్నారు. వీరాంజనేయులు, మట్టం వెంకటేశ్వర్లు, ఇమ్మడి మల్లికార్జున, నక్కా రమణ, పి. వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, ఇ. శ్రీను పాల్గొన్నారు.

వలంటీర్లే సంక్షేమ వారధులు



సేవారత్న వలంటీర్లును సన్మానిస్తున్న మంత్రి సురేష్

పుల్లలచెరువు: అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలు, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వలంటీర్లే వారధులని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పుల్లలచెరువు ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం మండలంలోని వలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉండాలనే సంకల్పంతో సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. గ్రామాల్లో కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ఎంతో కృషిచేస్తున్నారని ప్రశంసించారు. అర్హులైన ఏ ఒక్కరికైనా సంక్షేమ పథకం అందలేదని అడిగితే అందుకు వలంటీర్లు కారణమవుతారన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.2.11 లక్షల కోట్లను లబ్ధిదారుల ఖాతాలో జమచేసిందని, ఇదంతా వలంటీర్ల వలన జరిగిందని అన్నారు. అన్ని గ్రామాల్లో వలంటీర్లు తప్పని సరిగా తనకు కేటాయించిన ఇళ్లపై దృష్టిపెట్టి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలలు కన్న వలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో ఎంతో మందికి మేలు జరుగుతోందని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సేవారత్న, సేవామిత్రలకు ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వాగ్యానాయక్, ఎంపీపీ లాజర్, డీఎల్‌డీవో సాయికుమార్, తహశీల్దార్ దాసు, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఈవోఆర్డీ బాలునాయక్, ఎంపీటీసీ రాములు, రాష్ట్ర సాంస్కృతిక కళాసమితి డైరెక్టర్ లక్ష్మీబాయ్, నాయకులు రఘు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సురేష్ పర్యటన

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆదివారం మండలంలోని గంజివారిపల్లె పంచాయతీ పరిధి నల్లమల అటవీ ప్రాంతం అల్లిపాలెం చెంచు గూడెంలో పర్యటిస్తారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి చెంచులకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తారని, అనంతరం అల్లిపాలెంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఉపాధ్యాయుని బైక్ యాత్ర

మార్కాపురం టౌన్: సోషల్ మీడియా నుంచి విద్యార్థులు బయట పడాలని, పుస్తక పఠనం వైపు దృష్టి సారించాలంటూ అవగాహన కల్పించేందుకు జాళ్ళపాలెంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మంచికంటి వెంకటేశ్వరరెడ్డి బైక్ యాత్ర చేస్తున్నారు. ఇది శనివారం సాయంత్రం మార్కాపురానికి చేరింది. గ్రంథ పాలకులు శివారెడ్డి ఆధ్వర్యంలో సాహిత్య అభిమానులతో చర్చా గోష్ఠి జరిగింది.

10 కుటుంబాలు పార్టీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మర్రిపాలెం వైఎస్సార్ సీపీ నాయకులు సింగారెడ్డి సుబ్బారెడ్డి, డి.ప్రసాదరెడ్డి, కల్లం గురవారెడ్డిల ఆధ్వర్యంలో ముదిరాజ్ కుటుంబాలకు చెందిన కర్నా చినకొండయ్య, ఆంజనేయులు, బోనం కేశవులు 10 కుటుంబాలతో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే కేపీ, మాజీ ఎమ్మెల్యే ఉడుముల, ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు పార్టీలకు అతీతంగా అమలవుతున్నాయన్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సంక్షిప్తంగా

గుండెపోటుతో వీఆర్వో మృతి

మార్కాపురం టౌన్: బాపట్ల జిల్లా మార్టూరు పట్టణ వీఆర్ఓతో పనిచేస్తున్న మార్కాపురం నివాసి గుంటక శ్రీనివాసరెడ్డి (55) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య, పిల్లలున్నారు. భౌతిక ఖాయాన్ని వీఆర్ఓల సంఘం డివిజన్ అధ్యక్షుడు సుబ్బారామిరెడ్డి, బడేసాహెబ్, రెవెన్యూ ఉద్యోగులు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వృద్ధాశ్రమానికి వంట పాత్రలు

గిద్దలూరు రూరల్: వైపీ యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని పీఆర్ కాలనీ సంజీవని అనాథ వృద్ధాశ్రమానికి శనివారం వంట పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా వైపీ యువసేన అధ్యక్షుడు వై.బాలు మాట్లాడుతూ వైపీ యువసేన ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి ఉపయోగపడే వంట పాత్రలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. యర్రారెడ్డి, దండెబోయిన రమణ, ఆశ్రమం నిర్వాహకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

గిద్దలూరు రూరల్ (కొమరోలు): ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ రమాదేవి అన్నారు. అక్కపల్లెలో శనివారం మాట్లాడారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు. సీఐ ఫిరోజ్ పాల్గొన్నారు.

నీటి వనరులపై అవగాహన

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లిలో రిలయన్స్ ఫౌండేషన్, ఎఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ ఎగ్గోని కుమారి అధ్యక్షతన చెరువులు, నీటి కుంటలు, నీటి ట్యాంక్‌లు వాటి లభ్యతపై గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పించారు. చెరువుల అభివృద్ధిపై చర్చించారు. గ్రామస్తుల సహకారంతో గ్రామ మ్యాపింగ్ చేసి గ్రామంలో ఉన్న వనరులను గుర్తించారు. నీటి లభ్యత ఎక్కువ ఉంటే తాగునీటికి, సాగు నీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ప్రతి నీటి బొట్టును మనం నిల్వ చేసుకుంటే భూగర్భ జలాలు పెరిగి తాగునీటికి, సాగు నీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందని వివరించారు. నీటి లభ్యత గురించి రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ బాబూరావు దృష్టికి తీసుకెళ్తామని ఎఫర్డ్ టీమ్ జెస్సీ గ్లోరీ, శ్రీలక్ష్మి, జగన్, చిన్నబాబు తెలిపారు.

రీ సర్వే పనులు పరిశీలించిన సబ్ కలెక్టర్



రీ సర్వే పనులు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

గిద్దలూరు రూరల్: మండలంలోని కొత్తకోట పరిధిలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పొలాలకు నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ శనివారం పరిశీలించారు. నంతరం గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు ప్రయత్నించాలన్నారు. తహసీల్దార్ కొమ్ము విజయకుమారి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాదరావు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

బేస్తవారిపేట: కంభం మండలం చిన్న కంభానికి చెందిన ఆటో డ్రైవర్ బండారి రంగస్వామి (32) శనివారం బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రంగస్వామి దంపతులు తరుచూ గొడవ పడుతున్నారు. భార్య పుట్టిళ్లు కంభంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరిగింది. భార్య తరఫు బంధువు ఒకరు చెయ్యి చేసుకోవడంతో అవమానంతో ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ మాధవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వృషభరాజుల బలప్రదర్శన

పెద్దారవీడు: మండలంలో గొబ్బూరు గ్రామంలో ఉయ్యాల పోలేరమ్మ తల్లి, పోతురాజు స్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా 31వ తేదీ రాష్ట్రస్థాయి సీనియర్ ఒంగోలు జాతి వృషభరాజుల బలప్రదర్శన నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. రూ.80 వేలు, రూ.60 వేలు, రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు బహుమతులుంటాయన్నారు. రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని, వివరాలకు 8688650549, 8464874149, 9390212844 ఫోన్ నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

నూతన వధువుకు బూచేపల్లి ఆశీర్వాదం



ఆశీస్సులు అందిస్తున్న బూచేపల్లి

తాళ్లూరు: మండలంలోని విఠలాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కోట వెంకటేశ్వరరెడ్డి కుమార్తె రాజ్యలక్ష్మి వివాహం సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ శనివారం ఆశీస్సులు అందించారు. చైర్ పర్సన్‌కు వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి, అంజమ్మ దంపతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సాదర స్వాగతం పలికారు.

శివాలయంలో గుడి గంటలు చోరీ

దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోటలో నూతనంగా శివాలయం నిర్మించారు. పది రోజుల క్రితం ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టారు. శనివారం రాత్రి దొంగలు గుడిలో ఉన్న గంటలు చోరీ చేశారు. ఉదయం గ్రామస్తులు గుడి దగ్గరకు వెళ్లగా గంటలు మాయమైనట్లు గుర్తించారు.

150 మందికి అన్నదానం



మాట్లాడుతున్న ఎస్వీ

మార్కాపురం: పట్టణంలోని వృద్ధులు, అనాథలు, సాధువులకు అన్నదానం చేసినట్లు యస్వీకేపీ డిగ్రీ కళాశాల విశ్రాంత లెక్చరర్ సూరె వెంకటేశ్వర్లు (ఎస్వీ) శనివారం తెలిపారు. ప్రతి రోజూ 25 నుంచి 30 మందికి, ప్రతి శనివారం 150 మందికి తాను అన్నదానం నిర్వహిస్తునట్లు తెలిపారు. నాదెళ్ళ చంద్రమౌళి, విశ్రాంత ప్రిన్సిపాల్ డేవిడ్ స్టోన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథులు వలంటీర్లు

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు చేర్చటంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ వలంటీర్లు సంక్షేమ సారథులని ఎంపీపీ మోరబోయిన మురళీ కృష్ణయాదవ్, మండల వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు నుసుం బాలచంద్రుడు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నాగరాజుకుంట, చినారికట్ల, పెదారికట్ల సచివాలయాల పరిధిలోని వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలను అందించి ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ జనానకదన్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మార్కాపురం: సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ వీరరాఘవరెడ్డి అన్నారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిమెంట్ కొట్లు, వస్త్ర దుకాణాలు, చిల్లర కొట్ల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు వివిధ రకాల మార్గాల్లో వ్యాపారులను, ప్రజలను బురిడీ కొట్టించి వేల రూపాయలు కాజేస్తున్నారని హెచ్చరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యాపారి, లేదా వినియోగదారుల అకౌంట్‌లో నుంచి డబ్బులు డ్రా చేస్తున్నారన్నారు. సీఐ భీమానాయక్ మాట్లాడుతూ ఏటీఎం పిన్ నంబర్లు, ఓటీపీలు, బ్యాంక్ అకౌంట్ నెంబర్లు, ఆధార్‌కార్డు నెంబర్లు ఎవరికీ చెప్పొద్దని తెలిపారు. అనుమానాస్పదంగా ఉంటే సమాచారం అందించాలని పట్టణ, రూరల్ ఎస్ఐలు శశికుమార్, సుమన్ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో భవిష్యత్తుకు పునాది

మార్కాపురం టౌన్: వ్యక్తిత్వ వికాసమే విద్యార్థుల భవిష్యత్‌కు పునాదని వీహెచ్ఆర్ విద్యాసంస్థల చైర్మన్, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి అన్నారు. శనివారం కళాశాలలో విద్యార్థులకు 3 రోజుల వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటేనే జీవితంలో రాణిస్తారన్నారు. లక్ష్యాన్ని ఏర్పచుకుని చదవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషాఈశ్వరన్ మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే పంచ సూత్రాలు పాటించాలని చెప్పారు. సెల్‌ఫోన్, టీవీ, యూట్యూబ్‌లను విజ్ఞానానికి ఉపయోగించుకోవాలని వాటిని చూస్తూ కాలాన్ని వృథా చేస్తే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ఏఓ రవీంద్ర వివిధ విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేత మృతి



నివాళులర్పిస్తున్న మద్దిశెట్టి రవీంద్ర

తాళ్లూరు: వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి నుసుం చిన ఆంజనేయులు (59) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన తన పొలంలో వ్యవసాయ పనుల కోసం శనివారం వెళ్లగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలి పోయాడు. ఆయన తండ్రి పెద లక్ష్మీరెడ్డి, తమ్ముడు సుబ్బారెడ్డిలు సర్పంచ్‌లుగా పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఫోన్ చేసి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. వైఎస్సార్ సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్‌పీ నాగార్జునరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఐ.వేణుగోపాల్‌రెడ్డిలు నివాళులర్పించారు.

పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ముండ్లమూరు: ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న దళిత రైతులు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని డిప్యూటీ తహసీల్దార్ పుల్లారెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శనివారం దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూముల రీసర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి తమ సమస్యలు తెలియజేసి పట్టాలు పొందొచ్చన్నారు. రైతులకు ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. డీబీఆర్‌సీ కమ్యూనిటీ మొబలైజర్ గోపనబోయిన వెంకటరావు, వ్యవసాయ సిబ్బంది బీవీ నరేంద్ర, సీసీ మోహనరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

త్రిపురాంతకం: అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి వైఎస్సార్ సీపీ నాయకులు సహకారం అందించారు. స్థానిక అంబేడ్కర్ కాలనీకి చెందిన ఎం.కోటయ్య పూరిల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి వైఎస్సార్ సీపీ నాయకులు పది వేల రూపాయల నగదు, దుప్పట్లు, బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, దేవాలయాల ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యుడు పి.మల్లికార్జున్, పార్టీ నాయకుడు సుబ్రహ్మణ్యం సహకారం అందించిన వారిలో ఉన్నారు.